ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 2001:2015 Certified
aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్: 0891-2844000
july 02-08, 2023




# ఏయూ లుక్స్
తెలుగు వార పత్రిక
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 73 | పేజీలు : 10



# ఏయూలో వైఎస్ఆర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ



**ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి**

**విద్యారంగంపై వైఎస్సార్‌ది చెరగని ముద్రని వ్యాఖ్య**

**ఏయూలో తొలి విగ్రహం ఏర్పాటు ప్రజలకు స్ఫూర్తినిచ్చింది**

**వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి**

**ఏయూ న్యూస్, జూలై :** విద్యా రంగంపై స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిది చెరగని ముద్ర అని వై.ఎస్.ఆర్.సి.పి. ఉత్తరాంధ్రా సమన్వయకర్త, టి.టి.డి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిగా వై.ఎస్.ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఘనత ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఉంది. వై.ఎస్.ఆర్ అకాలమరణం అనంతరం ఆయన ఉన్నత విద్యకు అందించిన సేవలు నిరాజనం పలుకుతూ 2009 లో ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు ఇక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. ప్రస్తుతం ఆ విగ్రహం స్థానంలో ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి వైఎస్ఆర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు నాంది పలికారు. ఇందులో భాగంగా వై.ఎస్.ఆర్. జయంతిని పురస్కరించుకుని శనివారం వై.వి. సుబ్బారెడ్డి సమక్షంలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు పలువురు రాజకీయనాయకులు ఈ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలవారికి విద్య, వైద్య సదుపాయాలు కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఘనత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. దేశంలో మొదటి సారిగా పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను తరువాయి 2 లో



**అధునాతన మౌళిక వసతులో కూడిన స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్ ఏయూ కేంద్రంగా ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఏయూతో ఎన్‌టీపీఐ రూ.60 కోట్లుతో ఇటీవల ఎంఓయూ చేసుకుంది. దీనికి అవసరమైన భూమిని ఏయూ సమకూర్చనుంది. ఏయూలో ఈ కేంద్రం ఏర్పాటుతో రాష్ట్ర యువతకు, ప్రధానంగా ఉత్తరాంధ్ర యువతకు ఎంతో ఉపయుక్తం కానుంది. మూడు దశ లుగా నిర్మాణాలు చేపట్టనున్నారు. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి.**

# ఏయూతో ఎన్‌టీపీఐ రూ.60 కోట్లు ఎంఓయూ

**లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో స్టార్టప్, ఇంకుబేషన్ సెంటర్**

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా(ఎస్‌టిపిఐ) అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇటీవల ఏయూ పాలక మండలి సమావేశంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎస్‌టిపిఐ ఏపి,తెంగాణ డైరెక్టర్ సి.వి.డి రామ్ ప్రసాద్‌లు సంతకాలు చేసారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఎస్‌టిపిఐ సహకారంతో రూ 60 కోట్లతో నూతనంగా అధునాతన మౌళిక వతసుతలో కూడిన స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏయూలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నగరానికి చేరువలో ఏయూలో ఈ కేంద్రం ఏర్పాటు కావడం రాష్ట్ర యువతకు, ప్రధానంగా ఉత్తరాంధ్ర యువతకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. దీనికి అవసరమైన భూమిని ఏయూ పరంగా అందించడం జరుగుతోందన్నారు. మూడు దశలుగా చేపట్టే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఏయూలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆ హబ్‌ను ఏర్పాటు చేసామని, దీనిలో 102 అంకుర సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. మరొక 150 సంస్థలు ఏయూ కేంద్రంగా పనిచేయడానికి తమకు దరఖాస్తు చేసుకున్నాయన్నారు. నూతనంగా ఎస్‌టిపిఐ నిర్మించే ఇంక్యుబేషన్ సెంటర్ రాష్ట్ర తరువాయి 2 లో

**ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో డిజైన్ థింకింగ్ అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు**

**వర్చువల్ విధానంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర సామాజిక, న్యాయ సాధికారత శాఖ మంత్రి నారాయణస్వామి**



## సృజనాత్మకత, వినూత్న ఆవిష్కరణలు

# అలవరచుకోవాలి

**ఏయూ న్యూస్, జూలై :** సృజనాత్మక ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణలు యువత అలవరచుకోవాలని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి ఏ.నారాయణ స్వామి అన్నారు. డిజైన్ థింకింగ్ అంశంపై ఆంధ్రవిశ్వ విద్యాలయం ట్రాన్స్ డిసిప్లీనరీ హబ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ఏయూలోని కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగింది. ఈ సదస్సు ప్రారంభ కార్యక్రమంలో మంత్రి నారాయణ స్వామి వర్చువల్ విధానంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజైన్ థింకింగ్ మైండ్‌సెట్‌ని అలవాటు చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో డిజైన్ థింకింగ్ బలమైన సాధనంగా మార్పుచెందు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విభిన్న శాస్త్ర అంశాలను మిళితం చేస్తూ సదస్సు నిర్వహణ చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయ సాధకుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. ప్రతీ వ్యక్తి తన సామర్థ్యాలను రుజువు చేసుకునే వేదికలుగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తున్నాయన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్న విధానం పట్ల కేంద్ర మంత్రి హర్షం వ్యక్తం చేశారు. దార్శనికతతో తరువాయి 3 లో

# ఏయూలో వైఎస్ఆర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ










▶▶ మొదటి పేజీ తరువాయి

అభ్యసించాలనే కల నెరవేరిందన్నారు. ఆరోగ్య శ్రీ పతకాన్ని దేశంలోనే తొలిసారిగా అందుబాటడులోకి తెచ్చినఘనత వైఎస్ఆర్దే అన్నారు. ఫీజురియంబర్స్మెంట్ ద్వారా వెనుకబడిన వర్గాలకు చెందిన ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నారన్నారు. పేదలకు సంక్షేమం అందించడంలో వై.ఎస్.ఆర్ రెండు అడుగులు ముందుకు వేస్తే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పది అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. నాణ్యమైన ఉన్నత విద్య, నాణ్యమైన వైద్యసేవలే లక్షంగా ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. ఎంతో చారిత్రకత కలిగిన ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉమ్మడి రాష్ట్రంలోనే తొలిసారి వై.ఎస్.ఆర్. విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆనాడు విగ్రహం ఏర్పాటులోను ప్రస్తుతం కాంస్య విగ్రహం ఏర్పాటులోను ప్రత్యేక భూమిక పోసించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని ప్రసంశించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం పై తనతో పాటు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అపారమైన అభిమానం ఉందన్నారు. వర్సిటి అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు, నాన్‌టీచింగ్ స్టాఫ్ వర్శిటిలో వై.ఎస్.ఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని పెద్ద ఎత్తున కోరారన్నారు. దీంతో విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఉన్నత విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చిన మహానీయుడు వై.ఎస్.ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తన తండ్రి వై.ఎస్.ఆర్ అడుగు జాడల్లో నడుస్తూ సంక్షేమ ంతో వినూత్నమైన కార్యక్రమాలు పేద ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నారన్నారు. ఏయూలో 12 ఏళ్ల తర్వాత వై.ఎస్.ఆర్. జయంతిని పురస్కరించుకుని కాంస్య విగ్రహం ఏయూలో ఏర్పాటు చేసామన్నారు. ఆదిత్యా గ్రూప్ డైరెక్టర్ శేషారెడ్డి సహకారం తో ఇక్కడ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసామన్నారు. టి.టి.డి. చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి ఏయూలో ఉన్న వెంకటేశ్వరా ప్రేయర్ హాల్ ఆధునీకరణకు నిధులు అందించేందుకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సుబ్బారెడ్డి ఏయూలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైఎస్సార్‌సిపి నగర అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, ఎమ్మెల్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభరవిబాబు, ఆంధ్రాయూనివర్శిటి రెక్టార్ ఆచార్య కె.సమత, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య కిశోర్‌బాబు, ఆచార్య అర్జున్, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టి. షారోన్ రాజు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మహ్మద్ ఖాన్, జాన్ వెస్లీ, తైనాల విజయకుమార్, శోభ స్వాతిరాణి, పేడాడ రమణికుమారి, రొంగలి జగన్నాథం, ఏయూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గండుబోయిన రవికుమార్, రాంబాబు, డాక్టర్ బి.వి. రెడ్డి, లక్షణరెడ్డి, రాంబాబు తదితర ఉద్యోగులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏయూతో ఎన్‌టీపీఐ రూ.60 కోట్ల ఎంఓయూ

▶▶ మొదటి పేజీ తరువాయి






యువత అవసరాలను పూర్తిస్థాయిలో తీర్చుతుందన్నారు. కొద్దిరోజుల్లోనే పనులు సైతం ప్రారంభం అవుతాయన్నారు.

ఆర్థిక రాజధానిగా నిలుస్తున్న విశాఖకు ఈ కేంద్రం ఎంతో ఉపయుక్తగా నిలుస్తుందన్నారు. నేడు ఎస్‌టిపిఐ అందిస్తున్న సహకారం అతిపెద్ద వనరుగా రూపాంతరం చెందుతుందన్నారు. ఎన్‌టిపిఐ డైరెక్టర్ సి.వి.డి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎస్‌టిపిఐ విస్తరణ జరుగుతోంద న్నారు. అనువైన స్థలాన్ని అందించిన ఏయూకి కృతజ్ఞతలు తెలిపారు. ఐటి పరిశ్రమలు, స్టార్టప్ రంగాలను ప్రోత్సహిస్తామన్నారు. భవిష్యత్తులో విశాఖలో మరిన్ని కార్యక్రమాలను చేపడతా మన్నారు. సానుకూల పరిస్థితులు విశాఖలో ఉన్నాయన్నారు. ఎస్‌టిపిఐ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.సురేష్ మాట్లాడుతూ ఐటి రంగం పురోభివృద్ధికి ఏయూలో ఏర్పాటవుతున్న స్టార్టప్–ఇంక్యుబేషన్ కేంద్రం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. మానవ వనరులకు అనుగుణంగా ఉన్నత అవకాశాలు లభిస్తాయన్నారు. స్థానిక ప్రతిభను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం వీలవుతుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రాయూనివర్శిటి వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఎస్‌టిపిఐ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.రవి శంకర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.సుందర్ సింగ్, ఆంధ్రాయూనివర్శిటి రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ ఏయూ విద్య విభాగాధిపతి డాక్టర్ టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకత, వినూత్న ఆవిష్కరణలు అలవరచుకోవాలి



▶▶ మొదటి పేజీ తరువాయి

పనిచేస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని అభినందించారు. ఆయని సారథ్యంలో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రగతి పథంలో ముందుకు నడుస్తుందన్నారు. ఉన్నత విద్యాఅభివృద్ధికి విజ్ఞానానికి ఉన్నత వేదికగా ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలుస్తుండటం ఆదర్శనీయ మన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ మానవ జీవితంలో డిజైన్ థింకింగ్ భాగంగా మారిపోతోందన్నారు. ఆవిష్కరణల వెనుక అనేక సవాళు ఉంటాయన్నారు. సమస్యను అర్థం చేసుకుంటే పరిష్కారాన్ని అణ్వేషించడం సులభమవు తుందన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ సంపూర్ణ విజ్ఞాన విధానం అవలంభించడం అవసరమన్నారు. డిజైన్ థింకింగ్ ప్రాధాన్యతను వివరించారు. ఈఎస్ఎస్ ఈఎన్ఎన్ టెక్ సొల్యూషన్స్ ఫౌండర్ డైరెక్టర్ సాయిరాం బొల్లాప్రగడ మాట్లాడుతూ వాస్తవిక సమాజ సమస్యలకు పరిష్కారాలను చూపడం ఎంతో అవసరమన్నారు. ది టెక్ ఇంటర్న్ సంస్థ డైరెక్టర్ మహేష్ రఖేజ మాట్లాడుతూ సాంకేతికలు శరవేగంగా మార్పు చెందుతున్న నేపథ్యంలో యువత ఆలోచనా దోరణిలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. ఈ సదస్సులో ఇస్రో శాస్త్రవేత్త మూర్తి రేమెళ్ల, ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఏయూ ఆహబ్ సిఈఓ రవి ఈశ్వరపు, రవి సరిపల్లి తదితరులు ప్రసంగించారు. అనంతరం సదస్సు విశేశాలతో కూడిన ప్రత్యేక సంచికను డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్ వై.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఏయూలోని పలు కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సాంకేతికత దిశగా నైపుణ్యాలు పెంచుకోవాలి



భవిష్యత్ ముందస్తు సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్యాలను సాధించాల్సిన అవసరముందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మనిషికి సౌకర్యాలను సులభతరం చేసే దిశగా ప్రస్తుత సాంకేతికత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ దిశగా నేడు రోజుకో ఆవిష్కరణ పుట్టుకొస్తుందన్నారు. అయితే ఆయా ఆవిష్కరణల్లో కొన్ని ప్రపంచ స్థితిగతులనే మార్చేస్తున్నాయన్నారు. ఈ దిశగానే మన విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు కూడా ఉండాలన్నారు. డిగ్రీలు కొలమానం కావని, నైపుణ్యాలు కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. నిరంతర అభ్యాసకులుగా మారాల్సిన అవసరం ఆవిష్కర్తలపై ఉందన్నారు. నేటి తరానికి నిజమైన సంపదగా విజ్ఞానం నిలుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి విశ్వసిస్తూ నవ్య ఆలోచనలతో పనిచేసే విశ్వవిద్యాలయాలకు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. ఆయని ఆలోచనలకు అనుగుణంగా వర్సిటీలు ముందుకు సాగాలని సూచించారు. మనచుట్టూ ఉన్న సమస్యలే మనకు అవకాశాలు సృష్టిస్తాయన్నారు. వీటినే పరిశోధన అంశాలుగా మార్చుకోవాలని సూచించారు. ఏయూలో ఏర్పాటవుతున్న ఇంటిగ్రేటెడ్ స్టార్టప్ వ్యవస్థ దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలుస్తుందని వీసీ వెల్లడించారు.







## వనరుల అభివృద్ధి దిశగా కృషి



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చైర్ ద్వారా సామాజిక, యువ వనరుల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు సదస్సు కన్వీనర్, డాక్టర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. యువత పరిశోధకులు, ఆవిష్కర్తలను ప్రోత్సహించే దిశగా ఈ డిజైన్ థింకింగ్ అంశంపై జాతీయ సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. సదస్సుకు వర్చువల్ విధానంలో ముఖ్యఅతిథిగా వ్యవహారించిన కేంద్ర మంత్రి నారాయణ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సుకు 20 రాష్ట్రాల నుంచి 2 వేల మంది డెలిగేట్స్ హాజరయ్యారన్నారు. ఇందులో 40 విభిన్న విభాగాలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు ఉన్నారన్నారు. 60 సెషన్స్ ద్వారా వీరికి ఇంజినీరింగ్, సైన్స్, ఆర్ట్స్, లా కళాశాల పరిధిలో పలు ప్రత్యేక అంశాలపై ఉపన్యాసాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సెషన్స్‌లో 452 పరిశోధన పత్రాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగిందన్నారు. సదస్సు విజయవంతానికి సహకారం అందించిన వర్సిటీ ఉన్నతాధికారులకు, నిర్వాహకులకు ఆచార్య స్టీపెన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 2047 నాటికి దేశానికి ప్రత్యేక గుర్తింపు



నేటి సమాజ అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్ డిసిప్లీనరీ రీసెర్చ్ అవసరమని డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వై.శ్రీనివాస రావు అన్నారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ సాధారణ విషయాలకు భిన్నంగా సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు జరపాలని విద్యార్థులకు, పరిశోధకులకు సూచించారు. పరిశోధనాత్మక ఆలోచనల ఆచరణ క్రమంలో అనేక సవాళ్లు ఎదురవుతాయన్నారు. వీటిపై విద్యావేత్తలు, ఆచార్యులు నిరంతరం మేధోపరమైన చర్చలు జరిగితే విద్యార్థులకు పరిష్కారాలను చూపాలన్నారు. సృజనాత్మక పరిశోధనలను నిరంతరం ప్రోత్సహించాల్సిన అవసరం విద్యావ్యవస్థలపై ఉందన్నారు. 2047 నాటికి భారత దేశం అనేక రంగాలలో తనకంటూ ఒక గుర్తింపును సంపాదించుకునే దిశగా పనిచేస్తోందన్నారు. దీనిలో సాంకేతిక రంగం కూడా ఉండనుందన్నారు. ఇటీవల తాను హాజరైన సాంకేతిక ఆవిష్కరణల పోటీలో 22 సంవత్సరాల యువకుడు అభివృద్ధి చేసిన సాంకేతికతను వివరిస్తూ దీని రూపకల్పనలో మిళితమైన అనేక అంశాలను వివరించారు. విభిన్న శాస్త్రాలపై అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకతను సదస్సులో పాల్గొన్న డెలిగేట్స్‌కు తెలియజేశారు.



# అల్లూరి జీవితంపై డాక్యుమెంటరీ ఆవిష్కరణ



**ఏయూ న్యూస్, జూలై :** అల్లూరి సీతారామరాజు జీవితంపై విశ్రాంత పోలీసు ఉన్నతాధికారి కె.సత్యనారాయణ తయారు చేసిన డాక్యుమెంటరీని ఏయూ వీసీ కార్యాలయంలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రీసెర్చ్(ఐసిసిఆర్) డైరెక్టర్ జనరల్ కుమార్ తుహిన్ ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జీవితంలో జరిగిన వివిధ సంఘటనలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, వీటిని అందరికీ అందుబాటులో ఉంచే విధంగా సత్యనారాయణ దీనిని తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎన్.నాగేశ్వర రావు, ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ వారం డాక్టరేట్లు



### ప్రవీణ్ కుమార్ కు ఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో పరిశోధన చేసిన పి. ప్రవీణ్ కుమార్ కు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో ప్రవీణ్ కుమార్ కు పిహెచ్‌డి అవార్డు ప్రోసీడింగ్ అందించి వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి అభినందనలు తెలిరు. విభాగం ఆచార్యులు, పరిశోధకులు ప్రశంసించారు.

### తేజశ్వినికి ఏయూ డాక్టరేట్




**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం జియో ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన చేసిన వి. తేజశ్వినికి పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన ఛాంబర్ లో తేజశ్వినికి పిహెచ్‌డి ప్రోసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. తేజశ్విని ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, జియో ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్య వజీర్ మహ్మద్ పర్యవేక్షణలో విజయవంతంగా పశోధన చేసారు. ఈసందర్భంగా విభాగం ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

# ఆశయం కోసం బ్రతికిన వ్యక్తి రామారావు




**ఏయూ న్యూస్, జూలై :** ఆశయంకోసం బతికిన వ్యక్తిగా మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు నిలుస్తారని తెలుగు అకాడమి చైర్పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. గురువారం ఏయూ గాంధీ అధ్యయన కేంద్రంలో నిర్వహించిన ఎన్టిఆర్ సింహగాయత్రం పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టిఆర్ జీవితాన్ని వివరిస్తూ పుస్తకాన్ని రచించిన డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, డి.వి.ఎస్ శర్మలను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ గాంధీజీ ఆలోచనలు, తత్వాన్ని ఎన్.టి రామారావు ఇష్టపడేవారన్నారు. కష్టం నుంచి ఎదగడానికి ఎన్టిఆర్ జీవితం నిదర్శనమన్నారు. ప్రస్తుత తరం యువతకు గాంధీజీ గురించి విస్తృతంగా వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య కె.సీతా మాణిక్యం మాట్లాడుతూ గాంధీజీ తత్వాన్ని యువతకు చేరువ చేయడానికి నిరంతరం పనిచేస్తున్నామన్నారు. గాంధీ అధ్యయనకేంద్రం పూర్వ సంచాలకులు ఆచార్య చల్లా రామకృష్ణ మాట్లాడుతూ ఎన్టిఆర్ విద్యార్థిగా డిగ్రీ చదువుతున్న సందర్భంలో గాంధీజీ వేషాన్ని ధరించి అందరి మన్ననలు పొందిన సందర్భాన్ని గుర్తుచేసారు. కార్యక్రమంలో ఆచార్య ఏ.సీతారత్నం, ఎం.వి రాజశేఖర్, లిల్లీ గ్రేస్, యువ శ్రీ తదితరులు ప్రసంగించారు. అనంతరం గాంధీ అధ్యయన కేంద్రం తరపున డాక్టర్ లక్ష్మీ పార్వతిని సత్కరించి జ్ఞాపిక బహూకరించారు.

# గాంధీయన్ స్టడీస్ డైరెక్టర్‌గా మాణిక్యం

## గాంధీయన్ స్టడీస్ సెంటర్‌ను బలోపేతానికి కృషి




**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్న గాంధీయన్ స్టడీస్ సెంటర్ ను మరింత బలోపేతం చేస్తానని ఆచార్య కె. మాణిక్యం పేర్కొన్నారు. ఏయూ గాంధీయన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించచన ఆచార్య కె. సీతామాణిక్యం మాట్లాడుతూ ఏయూలో ఎంతో ప్రతిష్టాత్మకమైన గాంధీయన్ స్టడీస్ సెంటర్ ఉందని, విద్యార్థులు గాంధీ మార్గంలో పయనించాలని, అలాగ అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసారు. తనకు అందించిన పదవి ఎంతో ప్రతిష్టాత్మకమైందిగా పేర్కొన్నారు. అనంతరం ఆచార్య చల్లా రామకృష్ణ గాంధీయన్ స్టడీస్ సెంటర్ బాద్యలు ను అందించారు. ఇంతవరకు గాంధీయన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ గా వ్యవహరించి ఆచార్య చలా రామకృష్ణ విద్యార్థులకు పలు కోర్సులు అందించామన్నారు. ఈసందర్భంగా ఆచార్య సీతారత్నం, పూర్వ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణను ఘనంగా సత్కరించారు.





# అల్లూరి జీవితాన్ని సమగ్రంగా అధ్యయనం చేయాలి



**ఏయూ న్యూస్, జూలై :** అల్లూరి సీతారామరాజు జీవితాన్ని సమగ్రంగా అధ్యయనం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. మంగళవారం ఉదయం ఏయూలో అల్లూరి జయంతిని పురస్కరించుకుని ఏయూ న్యాయ కళాశాల వద్దనున్న అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం సెంటర్ ఫర్ అల్లూరిసీతారామ రాజు హిస్టరీ-ట్రైబల్ స్టడీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అల్లూరి జీవితం, త్యాగం, ధీరత్వం, కష్టాలు వంటివి నిశితంగా పనిశీలించే ప్రయత్నం జరగాలన్నారు. ఆయన జీవితాన్ని చిన్నారులకు పాఠ్యాంశంగా బోధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం, దాతల సహకారంతో ఈ కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. శాసన మండలి మాజీ సభ్యులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ మేధావుల వేదికగా నిలచే ఏయూలో అల్లూరి అధ్యయన కేంద్రం ఏర్పాటు కావడాన్ని తాము ఆహ్వానిస్తున్నామన్నారు. ఏయూకి అనుబంధంగా పనిచేసిన ఏవిఎస్ కళాశాలలో అల్లూరి చదువుకోవడం జరిగిందన్నారు. గిరిజన చైతన్య స్ఫూర్తిగా అల్లూరి సీతారామ రాజు నిలుస్తారన్నారు. అల్లూరితో పాటు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించి, ప్రాణాలు కోల్పోయిన గిరిజనుల కటుంబాలను గుర్తించి, గౌరవించే విధంగా పనిచేయాలని సూచించారు. అల్లూరి పోరాటం ఎందరికో ప్రేరణగా నిలుస్తుందన్నారు. అల్లూరిని పట్టుకుని, నిర్భందించి చంపి, దహనం చేసిన మూడు ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తున్న విధానాలను వివరించారు. ఏయూలో అల్లూరి కేంద్రం అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కేంద్రం సంచాలకులు ఆచార్య వి.విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించిన

# వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి





**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా వై.ఎస్. ఆర్ జయంతి పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని టిటిడి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి ఈనెల 8 వ తేదీన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏయూ పరిపాలనా విభాగం వద్ద మొక్కలు నాటి ప్రారంబించారు. ఈ నెపధ్యంలో ఆదివారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గోని వివిధ రకాలు మెడిసిన్ ప్లాంట్‌లు నాటారు. అనంతరం మాట్లాడుతూ ఇంజనీరింగ్, ఆర్ట్స్ అండ్ కామర్స్, ఫార్మా కళాశాల, ఐఎఎస్ఇ, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలల ప్రాంగణంలో వందలాది మొక్కలు ఈ వర్షాల్లో నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. వీటిలో భాగంగా ఆదివారం ఇంజనీరింగ్ కళాశాల విభాగాలు వద్ద మొక్కలు నాటామన్నారు.అలాగే ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ మహ్మద్ ఖాన్, ఆచార్య వీర్రాజు, తదితరులు పాల్గోన్నారు.

# పర్యావరణహితంగా నడచుకోవాలి




**ఏయూ న్యూస్, జూలై :** పర్యావరణహితంగా ప్రజలు నడచుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఇంటర్నేషనల్ ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగ్ డే ని పురస్కరించుకుని ప్రత్యేక పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. 'సే నో టు సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్-బ్రింగ్ యువర్ ఓన్ బ్యాగ్-గ్రో గ్రీన్ బ్యాగ్స్' అనే నినాదంతో తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రతీ విద్యార్థి చక్కని సందేశాన్ని సమాజంలోనికి తీసుకువెళ్లే దిశగా ఆచార్యులు కృషిచేయాలన్నారు. విద్యవిభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్లాస్టిక్‌పై నిషేదం విధించడం జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో సైతం సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ని నిషేదించారని, దీనికి ప్రజలంతా పాటించాలన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను గుర్తించాలని, భవిష్యత్ తరాలు పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలిన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ డాక్టర్ బి.ప్రవీణ, డాక్టర్ వి.వి.వి ప్రకాష్, డాక్టర్ కె.రాము, డాక్టర్ రాజు, హేమలత తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో వాష్‌రూంలు ప్రారంభం

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంగ్లమాధ్యమం పాఠశాలలో లారస్ ల్యాబ్స్ సహకారంతో నూతనంగా నిర్మించిన వాష్‌రూంలు బ్లాక్‌ని విద్యార్థులతో కలసి ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌లు ప్రారంభించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా వీటిని నిర్మించి అందించిన లారస్ ల్యాబ్స్ డైరెక్టర్ సత్యనారాయణకు వర్సిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్ కళాశాల విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇంజనీరింగ్ విద్యార్థులతో సమానంగా వీరికి భారీ వేతనాలతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కల్పన సాకారం అవుతోంది. ఏయూ స్టాటస్టిక్స్ విభాగానికి చెందిన 5, ఏయూలో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన ఒక విద్యార్థికి ది డిజిఫాక్ సంస్థలోసాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఉద్యోగాలు లభించాయి. వీరికి ప్రారంభంలోనే వార్షిక వేతనంగా రూ 4 లక్షలు అందిస్తున్నారు. మంగళవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు నియామక పత్రాలను డిజిఫాక్ సంస్థ నిర్వాహకులు అమల్ రాజ్ నియామపత్రాలు అందజేశారు. ఏయూ విద్యార్థులకు అవసరమైన శిక్షణ అందించి, ఉద్యోగాల కల్పన చేస్తున్న డిజిఫాక్ సంస్థ కృషిని వీసీ ప్రసాద రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా పనిచేయాలని డిజిఫాక్ సంస్థ నిర్వాహకులకు వీసీ సూచించారు.

# ఖచ్చితమైన, నాణ్యమైన సమాచారం ఉండాలి

**హెల్త్‌మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌పై రెండు రోజలు శిక్షణ తరగతులు ప్రారంభం**

**కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ డిప్యూటి డైరెక్టర్ జనరల్ అంజలీ రావత్**




**ఏయూ న్యూస్, జూలై :** ఖచ్చితమైన, నాణ్యమైన సమాచారం సంగ్రహించే విధానాలను అవలంభించాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ గణాంఖ శాఖ డిప్యూటి డైరెక్టర్ జనరల్ అంజలి రావత్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం జనాభా అధ్యయన కేంద్రం, భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సౌజన్యంతో గ్రీన్ పార్క్ హెూటల్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్‌షాప్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ హెల్త్‌మేనేజ్‌మెంట్‌లో సమాచారాన్ని సేకరించడానికి నూతన విధానాలను అవలంభించడం జరుగుతోందన్నారు. వీటిపై విస్తృత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నేడు గ్రామీణ స్థాయిలో సమాచారం అవసరం ఏర్పడుతోందన్నారు. అన్ని మంత్రిత్వ శాఖలు హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌లో పొందుపరచిన సమాచారాన్ని ఉపయోగించడం జరుగుతోందన్నారు. సమాచారాన్ని అందించడంతో పాటు నాణ్యమైన సమాచారాన్ని అందించే విధంగా వ్యవస్థలను బలోపేతం చేస్తున్న విధానం వివరించారు. నూతన విధానాలపై అవసరమైన శిక్షణ కార్యక్రమాలను సైతం నిర్వహిస్తామన్నారు. హెచ్ఎంఐఎస్‌లను పటిష్టం చేయడంలో జనాభా పరిశోధనకేంద్రాల ప్రాధాన్యతను తెలియజేశారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా అవసరమైన అధ్యయనాలు జరపడానికి పిఆర్‌సిలలోని నిపుణుల సహకారం స్వీకరించాలని సూచించారు. జనాభా వృద్ధిలో ముందుంటున్న భారత్‌లో జనాభా పరిశోధన కేంద్రాలను పటిష్టం చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ దిశగా తాము పనిచేస్తున్నామన్నారు. నూతన విధానాలను అవలంభించే సమయంలో కొన్ని సమస్యలు వస్తాయని వాటిని సరళతరం చేయాలని సూచించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆరోగ్య భారతవానితోనే సంపన్న భారతావని సాకారం అవుతుందన్నారు. జనాభా పెరుగుదల, ఆరోగ్యం రెండు అంశాలు దేశ ప్రగతికి ఎంతో కీలకమన్నారు. వ్యవస్థలను నిరంతరం మెరుగు పరచడం, వర్తమాన అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి ఇటువంటి సదస్సులు దోహదపడతాయన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య బి.మునిస్వామి మాట్లాడుతూ తమ పిఆర్‌సి కేంద్రం ఇప్పటికే 199రీసెర్చ్ రిపోర్టులను అందించిందని, 16 రీసెర్చ్ స్టడీస్, 13 సదస్సులను నిర్వహించిందన్నారు. సదస్సులో ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులు కుమార్ సుందరం, ప్రతీ తివారి తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సులో పది రాష్ట్రాలకు చెందిన హెల్త్ మేనేజమెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ అధికారులు, దేశ వ్యాప్తంగా ఉన్న 18 జనాభా అధ్యయన కేంద్రాల అధికారులు పాల్గొన్నారు.బి.ముని స్వామి తెలిపారు.





# పుస్తకావిష్కరణ చేసిన తితిదే ఛైర్మన్



**ఏయూ న్యూస్, జూలై :** ఆచార్య సూర్యదేవర సత్యనారాయణ రచించిన ఓం నమో వెంకటేశాయ మోక్షదాయక గోవిందా హరి గోవిందా పుణ్యదాయకం అనే రెండు పుస్తకాలను తి.తి దే ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఏయూ హిందీ విభాగంలో జరిగిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, మాజీ ఎంపి ఆచార్య యార్లగడ్డ లక్ష్మిప్రసాదు తదితరులు కలిసి ఆవిష్కరించారు.




# యువత ఆధ్యాత్మిక విలువలు, నైతికత అలవర్చుకోవాలని..



**ఏయూ న్యూస్, జూలై :** ఆధునిక కాలంలో ద్విసహస్రావధాని అంతర్జాతీయ ఖ్యాతి గడించిన అధికార భాషా సంఘం మాజీ చైర్మన్ డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మ మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక విలువలు, నైతికత అలవర్చుకోవాలని సూచించారు. గాంధేయ అధ్యయన కేంద్రం ఈరోజు ఇక్కడ నిర్వహించిన "గాంధీ అండ్ ఎసోటెరిక్ ఫిలాసఫీ" అనే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు.డాక్టర్ నాగఫణి శర్మ కోప నిర్వహణ పద్ధతుల గురించి వివరించారు మరియు భారతీయ తాత్విక భావనలు ప్రజల వివిధ మానసిక సమస్యలకు పరిష్కారాలను ఇస్తాయని అన్నారు.డాక్టర్ నాగఫణి శర్మ "సింహ వరాహముఖి" పుస్తకాన్ని విడుదల చేశారు, ఇందులో సంచరించే మనస్సుకు శాంతి నివాసాన్ని సాధించడానికి అవసరమైన 110 ఆధారాలు ఉన్నాయి.పుస్తక రచయితలు డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, డాక్టర్ డి.కె.ఐ.ఎన్.ప్రసాద్‌లను ఆయన అభినందించారు.వర్క్‌షాప్‌కు గాంధీయన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ జనాభా అధ్యయన కేంద్రంలో రెండురోజుల సదస్సు

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం జనాభా అధ్యయన కేంద్రం, భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సౌజన్యంతో రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో పది రాష్ట్రా లకు చెందిన హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ అధికారులు, దేశ వ్యాప్తంగా ఉన్న 18 జనాభా అధ్యయన కేంద్రాల అధికారులు పాల్గొంటున్నారని ఏయూ జనాభా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య బి.ముని స్వామి తెలిపారు. గురువారం ఉదయం 9.30 గంటలకు నగరంలోని గ్రీన్‌పార్క్ హెూటల్‌లో సదస్సును కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డిప్యూటి డైరెక్టర్ జనరల్(స్టాటస్టిక్స్) అంజలి రావత్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభిస్తారు. సదస్సులో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్,ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, భారత ప్రభుత్వ స్టాటస్టిక్స్ డివిజన్ డైరెక్టర్ కుమార్ సుందరం, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రీతి తివారి తదితరులు పాల్గొంటారు. తొలిరోజు హెల్త్‌మేనేజ్‌మెంట్‌లో వస్తున్న మార్పులు తదితర అంశాలపై అవగాహన సదస్సును నిర్వహిస్తారు. రెండవ రోజు డేటా అనాలసిస్ బై యూజింగ్ స్టాటస్టిక్స్ అంశంపై నిపుణుల ప్రసంగాలు, ప్రత్యక్ష శిక్షన సైతం అందిస్తారు. రెండవ రోజు ఏయూ స్టాటస్టిక్స్ విభాగం ల్యాబ్‌లో సదస్సుకు హాజరైన ప్రతినిధులకు ప్రత్యక్ష శిక్షణ అందిస్తారు.

# భారతీయ విశిష్టతను ప్రపంచానికి చాటండి



ఏయూ న్యూస్, జూలై : భారత దేశంలో చదువుకున్న ప్రతీ విదేశీ విద్యార్థి తమ విద్యాభ్యాసం ముగించుకుని తిరిగి వెళ్లే సమయంలో తమ వెంట జ్ఞానంతో పాటు, భారతీయతను తీసుకువెళ్లాలని ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ కుమార్ తుహిన్ అన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన విదేశీ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు' ఎగ్జిట్-ఎంగేజ్‌మెంట్-ఈవినింగ్ (ఈ-3)' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహవారధులుగా విదేశీ విద్యార్థులు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. భారత దేశానికి విభిన్న దేశాలతో ఉన్న సత్సంబంధాలలో భాగంగా ఐసిసిఆర్ స్కాలర్‌షిప్‌లు అందిస్తూ విదేశీ విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేస్తున్న విధానం వివరించారు. దీని సహాయంతో విద్యార్థులు నూతన జ్ఞానాన్ని సంపాదించుకుంటూ, తమ సామర్థ్యాలను వృద్ధి చేసుకోవడం జరుగుతోందన్నారు. ఇటువంటి కార్య క్రమాల వలన విభిన్న దేశాలలో అనుబంధాలు బలోపేతం అవుతాయన్నారు. విద్యను పూర్తిచేసుకుని స్వదేశాలకు వెళుతున్న విదేశీ విద్యార్థులతో ఐసిసిఆర్ తమ అనుబంధా న్ని, సత్సంబంధాలను కొనసాగించే దిశగా ఈ కార్యక్రమా న్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతీ విద్యార్థికి భవిష్యత్ జీవన ప్రయాణంలో ఎటువంటి సహాయం అవసరమైనా అందించడానికి ఐసిసిఆర్ ఎల్లవేళలా సిద్ధం గా ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఐసిసిఆర్ జాతీయ స్థాయిలో నిర్వహించే విభిన్న కార్య క్రమాలను వివరించారు. ఏయూ సాధిస్తున్న ప్రగతిని ప్రశంసిస్తూ, పెద్దసంఖ్యలో విదేశీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం చేస్తున్న ఏయూ అధికారు లను అభినందించారు. సాంస్కృతిక దౌత్య సంబంధాలను కొనసాగిస్తూ, స్నేహాన్ని ప్రసరింప చేస్తున్నామన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూలో నేడు 1007 మంది విదేశీ విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నా రన్నారు. 54 దేశాలకు చెందిన విద్యార్థులకు స్థానం కల్పిస్తూ మినీ ప్రంపచాన్ని ఏయూలో చూడటం జరుగుతోందన్నారు. విద్యలో సమగ్ర మార్పులను తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలను ప్రోత్సహిస్తున్న విధానం వివరిస్తూ, విదేశీ విద్యార్థులకు సైతం వీటిలో అవకాశాలు కల్పించడం జరుగు తోందన్నారు. అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో విదేశీ విద్యార్థులకు వేక్సినేషన్ జరపించిన తొలి వర్సిటీగా ఏయూ ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమా నికి సంపూర్ణ స్థాయిలో పనిచేస్తున్న విధానం వివరించారు. కార్యక్రమంలో జోనల్ డైరెక్టర్ సునీల్ కుమార్ సింఘ్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆసోసియేట్ డీన్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు ఐసిసిఆర్ తమకు అందించిన సహకారం, ఏయూలో తమకు లభించిన నాణ్యమైన విద్య పట్ల సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం ఐసిసిఆర్ గుర్తించిన బాలక్క నేతృత్వంతో కూచిపూడి నృత్య ప్రదర్శనలు, విదేశి విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి.



























ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా విభాగం వద్ద ఏర్పాటుచేసిన స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంస్య విగ్రహం అవిష్కరణ అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చైర్మన్ సుబ్బారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏయూ ఉద్యోగులు పుష్పగుచ్ఛాలుతో వైఎస్ఆర్ కాంస్య విగ్రహానికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ప్రజా ప్రతినిదులు, ఆచార్యులు ఉద్యోగులు, పరిశోధకులు విద్యార్థులు హాజరయ్యారు.




















ఆంధ్రవిశ్వవిద్యాలయం
వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.
ప్రసాదరెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని
అభిమానులు పెద్ద ఎత్తున పుట్టిన రోజు
శుభాకాంక్షలు తెలియజేసారు. వందలాది మంది అభినుల
మధ్య వీసీ చేత కేకు కటింగ్ చేసి తినిపించారు. అనంతరం
పుష్పగుచ్చాలు అందజేసి అభినాన్ని చాటారు. అనంతరం వైస్
ఛాన్సలర్స్ ఆచార్య ప్రసాదరెడ్డి ఇంజనీరింగ్ క్యాంపస్ లో
మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏయూ రెక్టార్ ఆచార్య
కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, డీన్స్ డైరెక్టర్లు,
ఆచార్యులు, పరిశోధకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు
వీసీ కి పెద్ద ఎత్తు న శుభాకాంక్షలు తెలియజేసారు.

ఏయూ న్యూస్, జూలై






















































Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422